


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 9 జూన్ 2025 పేజీలు 8

# తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- చేప ప్రసాదం పంపిణీకి వచ్చేవారికి ఏలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నాం
- గత 170 సంవత్సరాలుగా బత్తిని కుటుంబం లక్షలాది మందికిక చేప ప్రసాదం పంపిణీ
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కి చేప ప్రసాదం వేసిన బత్తిని అమర్‌నాథ్ కుటుంబీకులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చేప ప్రసాదం తీసుకోవడంతో అస్తమా,ఉబ్బసం వ్యాధులనుంచి ఉపశమనం పొందవచ్చని, గత 170 సంవత్సరాలుగాఈ బత్తిని కుటుంబం లక్షలాది మందికి చేప ప్రసాదం అందిస్తుందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మృగశిర కార్తెను పురస్కరించుకుని నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన చేప ప్రసాదం కార్యక్రమంలో పాల్గొని బత్తిని కుటుంబ సభ్యులతోకల్సి చేప ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసం దర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశ నలుమూలలనుంచేగాక ఇతర దేశాలనుంచికూడ ప్రజలు భారీగా తరలివచ్చి, బత్తిని కుటుంబీకులు అందజేస్తున్న చేప ప్రసాదంను

మిగతా 2లో

# జోరుగా షెడ్ల నిర్మాణాలు

- అనుమతులు లేకుండా ఏర్పాటు
- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో షెడ్ల నిర్మాణాలు సాగుతున్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు..** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వార్డెన్ రెడ్డి స్కూల్ ఆపోజిట్ బంజారా కాలనీకి వెళ్లే రోడ్డులోని డిఫెన్స్ కాలనీ, హయత్ నగర్ పాత రోడ్డు మజీద్ దగ్గర, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బొమ్మలగుడి రోడ్డు నుంచి ప్రగతినగర్ కాలనీకి వచ్చే రోడ్డులో అక్రమంగా, అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇదే విషయమై స్థానికులు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. **పట్టని అధికారులు..** హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో అనుమతి లేని నిర్మాణాలపై స్థానికులు చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆమ్యామ్యాలకు అలవాటు పడి షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యే వరకు అటుగా వెళ్లడం లేదని జనం బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా హయత్ నగర్ డిజన్ పరిధిలోని మరో షెడ్డు నిర్మాణమే కారణంగా చెప్పవచ్చు. డివిజన్ పరిధిలోని ఇన్ఫర్మేషన్ కాలనీలో ఓ వ్యక్తి షెడ్డు నిర్మాణం చేపట్టగా, స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో రాజకీయ నాయకుల పేరు చెబుతుండడంతో ఎవరూ అటుగా తొంగి చూడడం లేదు. తాను ఎమ్మెల్యే పీఏను అంటూ చెబుతూ

మిగతా 2లో

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో మృతి

- మహాప్రస్థానంలో అంత్యక్రియలకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు
- పాడి మోసిన కేటీఆర్, హరీష్ రావు.
- మృతదేహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ ఆదివారం ఉదయం 5:45 నిమిషాలకు గచ్చిబౌలిలోని ఎఐజి హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచినట్టు వైద్యులు పేర్కొన్నారు. ఆయన కొంతకాలం గా ఆరోగ్య సమస్యలతో ఏఐజి హాస్పిటల్ లోనే వైద్యం పొందుతున్నారు. అయితే ఈనెల 5వ తారీఖు మధ్యాహ్నం మూడు గంటలకు కావూరి హిల్స్ లోని తన నివాసం లో గుండె పోటు రాగా వెంటనే కుటుంబ సభ్యులు ఏఐజి హాస్పిటల్ కు తరలించారు. అప్పటినుండి ఐసీయూలో ఉంచి డాక్టర్లు మె రుగైన వైద్యం అందించారు. అయినప్పటికీ బ్రెయిన్ డెడ్ అయిపోయి ఆదివారం ఉదయం చనిపోయారు. వెంటనే హాస్పిటల్ కి కేటిఆర్, హరీష్ రావు వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాగంటి పార్థివ దేహాన్ని

మిగతా 2లో

# తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి





**మొదటి పేజీ తరువాయి :** తీసుకునేందుకు భారీగా తరలివస్తుంటారని ఆయన చెప్పారు. ఇక్కడికి భారీగా ప్రజలు తరలివస్తున్న నేపథ్యంలో గత 15 రోజులనుంచే ముమ్మరంగా ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఏటా మృగశిర కార్తె రోజున బత్తిని కుటుంబ సభ్యులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదంపై ప్రజలకు ప్రగాఢ విశ్వాసం ఉండడంవల్లనే,ప్రతి ఏటా భారీగా తరలిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అస్తమా, ఉబ్బసంతో బాధపడుతున్న వారికి చేప ప్రసాదం తీసుకున్న వారు ఆనేక మంది ఈ వ్యాధులనుంచి విముక్తి పొందినట్లు మంత్రి తెలిపారు. ఇంత పెద్ద బృహత్తరమైన కార్యక్రమంలో పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో మంచినీరు,,అల్పాహారం, మధ్యాహ్నం భోజనం,మజ్జీగ పంపిణీ చేస్తున్నందున వారిని రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మృగశిర కార్తె ప్రారంభమైన పుష్పలంగా వర్షాలు కురిసే రాష్ట్రంతోపాటు దేశంలో పాడి పంటలతదో సుభిక్షంగా ఉండాలన్నారు. పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్కుమార్ గౌడ్ ప్రసంగిస్తూ మృగశిర కార్తె రోజున చేప ప్రసాదం తీసుకుంటే ఆనేక వ్యాధులు మటుమాయం అవుతాయనే ప్రజల విశ్వాసం అని,చేప ప్రసాదాన్ని నేనుకూడా ప్రతి సంవత్సరం తీసుకుంటానని ఆయన చెప్పారు. చేప ప్రసాదం పంపిణీకిక రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్కుమార్ యాదవ్, రాష్ట్ర మత్స్య శాఖ అభివృద్ధి చైర్మన్ మెట్టు సాయికుమార్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మధు యాష్కీ గౌడ్లుకూడా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉబ్బసం,అస్తమా వ్యాధితో బాధపడుతున్న రోగులకు చేప ప్రసాదంను అందజేసి,వారి జీవితాల్లో కొత్త వెలుగును నింపితున్న బత్తిని కుటుంబానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బత్తిని కుటుంబీకులు మాట్లాడుతూ తమ కుటుంబీకులు గత 170 సంవత్సరాలుగా అస్తమా,ఉబ్బసం వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఉచితంగా చేప ప్రసాదంను అందజేస్తున్నందున, తమ సేవలను గుర్తించి, పద్మశ్రీ అవార్డును ప్రకటించేలా తగిన చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ కమీషనర్ ప్రియాంక,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్కుమార్,బత్తిని కుటుంబ సభ్యులు,కర్ణాటక రాష్ట్ర ఏమ్మెల్సీ బి. మంజుల,జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్,నార్త్జోన్ డి.సి.పి.,అదనపుడి .సి.పి.,అబిడ్స్ డివిజన్ ఏసిపి ప్రేమ్కుమార్, బేగంబజార్ ఇన్స్పెక్టర్,గోషామహల్ డివిజన్ ట్రాఫిక్ ఏ.సి.పి. ధనలక్ష్మి,బేగంబజార్, అబిడ్స్,నాంపల్లి,సైఫాబాద్ ఇతర పోలీస్ స్టేషన్ల లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసులు, పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,ఎగ్జిబిషన్ సోసైటీ ప్రతినిధులు,వివిధ ప్రభుత్వ శాఖల రెవెన్యూ,ఫిషరీస్ కమీషనరేట్ అధికార,సిబ్బంది,ట్రాఫిక్,జలమండలి, ఆర్టీసి,లా అండ్ ఆర్డర్,విద్యుత్,ఆర్.అండ్ బి.,బల్దియా అధికార,సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో మృతి



**మొదటి పేజీ తరువాయి :** కావూరి హిల్స్లోని ఆయన స్వగృహం కు తరలించారు. కేటీఆర్ హరీష్ రావు కుటుంబ సమేతంగా గోపీనాథ్ ఇంటివద్దే ఉన్నారు. పాడేమోసి అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిజెపి నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్, ఈటెల రాజేందర్, దానం నాగేందర్,కవిత, దాసోజు శ్రావణ్ కుమార్ ,పద్మారావు, సబితా ఇంద్రారెడ్డి, సీ ఎన్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి, నవీన్ యాదవ్ పాల్గొని మృతదేహానికి నివాళు లర్పించారు. నివాళులు అర్పించారు. అనేకమంది టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి నివాళులు అర్పించారు. ఇంటి వద్ద నుండి రాయదుర్గం లో గల సినీ ప్రముఖుల మహాప్రస్థానం వరకు ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. **మాగంటి గురించి..** ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 1963లో హైదరాబాదు లోని నానక్ రామ్ గూడా లో జన్మించారు. 1982లో ఎన్టీ రామారావు స్థాపించిన టిడిపి పార్టీలో చేరటం జరిగింది. చురుకైన యువ నాయకుడుగా ఎన్టీ రామారావు గుర్తించి ,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా 1985 లో నియమించడం జరిగింది. 1987 నుండి 88 వరకు హుడా డైరెక్టర్ గా, 1988 నుండి 1993 వరకు జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులుగా పని చేశారు. 2014లో తెలంగాణ



విడిపోయి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ నుండి పోటీ చేసి టిడిపి ఎమ్మెల్యేగా అప్పటి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పై 9300 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో అధికారం చేపట్టడం జరిగింది. 2016లో కెసిఆర్ అండదండలతో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అప్పటినుండి టిఆర్ఎస్ నాయకుడిగా చనిపోయే వరకు అన్ని ఎన్నికలలో విజయం సాధించారు. 2018లో తిరిగి రెండవసారి టిఆర్ఎస్ పార్టీ నుండి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్కు కేసీఆర్ టికెట్ ఇవ్వడం జరిగింది.



# జోరుగా షెడ్ల నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి :**షెడ్డు నిర్మాణం తమదేనంటూ చెబుతుండడంతో ప్రభుత్వ నిబంధనలను ప్రజాప్రతినిధులే తుంగలోతొక్కుతున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మాగంటి గోపీనాథ్కు నివాళులర్పించిన సతీష్ రావు

కూకట్పల్లి, మేజర్న్యూస్ ఫ బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భౌతికకాయనికి ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు నివాళులర్పించారు.

## ఎల్బీనగర్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో 2004- 05 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సంతోషించారు. అనంతరం వారికి పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు.

## పల్లవి చరణ్ పాటలు మధురం...!



ముషీరాబాద్ ,మేజర్న్యూస్ :పల్లవి చరణ్మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో గానగంధర్వుడు ఎస్పీ బాలు జయంతి వేడుకలు త్యాగరాయ గానసభలో జరిగాయి. ఏకగళారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీరమణారెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది. గాయని పద్మ పాడిన పాటలు విశేషంగా అలరించాయి. విశ్వనాథ్,పి.అంజనీ కుమారి ,వినోద్గౌడ్ పాల్గొన్నారు. గాయకులు-రాజారాం, అబ్రహం శ్యాంసన్, రవికుమార్, కృష్ణప్రసాద్, సందూరి లక్ష్మణ్, కిశోర్ పాల్గొన్నారు. ప్రేక్షకులు అడిగిన పాటలను గాయనీ గాయకులు ఆలపించడం విశేషం.

## భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి



అమీర్ పేట,మేజర్ న్యూస్: భవనం మూడో అంతస్తు నుంచి ఓ వ్యక్తి క్రింద పడి మృాఎతి చెందిన సంఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.సీఐ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ధనలక్ష్మి బ్యాంకు ఎదురుగా ఉన్న భవనంపై నుంచి ఓ వ్యక్తి శనివారం క్రిందపడ్డాడు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఆర్ నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి వెంటనే చేరుకున్నారు.సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయసున్న వ్యక్తి, ఆకుపచ్చ రంగు పట్టీలున్న చొక్కా, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. తలకు తీవ్ర గాయం కావడంతో మృాఎతి చెందినట్లు గమనించారు.మృాఎతుడు వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదని సీఐ పేర్కొన్నారు.ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.మృాఎత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు.మృాఎతుడి వివరాలు తెలిసిన వారు ఎస్ఆర్ నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ

## పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మాదాపూర్,మేజర్ న్యూస్ : 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణ ఆదివారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలతో ఉన్న ఆయన అనుబంధాన్ని ఆత్మకథ పుస్తకం లో దత్తాత్రేయ పంచుకున్నారని పేర్కొన్నారు. గౌలిగూడ గల్లీ నుంచి హరియాణా గవర్నర్ గా ఆయన ఎదిగారని సీఎం గుర్తు చేశారు. తన సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులను చూశారని, ఏరోజూ కూడా దత్తాత్రేయ ప్రజలతో ఉన్న సంబంధాలను కోల్పో లేదన్నారు. శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ 'ఆటో బయోగ్రఫీ' పుస్తకావిష్కరణ జరిగింది. ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రాఫీ పుస్తకావిష్కరణ ఆదివారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలతో ఉన్న ఆయన అనుబంధాన్ని ఆత్మకథ పుస్తకంలో దత్తాత్రేయ పంచుకున్నారని పేర్కొన్నారు. గౌలిగూడ గల్లీ నుంచి హరియాణా గవర్నర్ గా ఆయన ఎదిగారని సీఎం గుర్తు చేశారు. తన సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులను చూశారని, ఏరోజూ కూడా దత్తాత్రేయ ప్రజలతో ఉన్న సంబంధాలను కోల్పో లేదన్నారు. 'ప్రజల కథే నా ఆత్మకథ ను ఆదివారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. పుస్తకం రాయాలని నేను అనుకోలేదు. కానీ నా అనుభవాలు రాయాలని చాలామంది చెప్పారు. కోవిడ్ సమయంలో ముందుగా విడియో రికార్డు చేసి తరువాత పుస్తక రూపంలో తీసుకు వచ్చాం. రాయి లాంటి నన్ను మనోహర్ షిండే అనే నాయకుడు శిల్పం గా మార్చారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటేనే గుర్తు వచ్చేది బండారు దత్తాత్రేయ. ఈ కార్యక్రమం నాకు ఎంతో ప్రత్యేకం. అజాత శత్రువు బండారు దత్తాత్రేయ. ప్రజల కథే నా ఆత్మ కథ.. అంటేనే ఆయన ప్రజలకు ఎంత దగ్గర ఉంటారో అర్థం అవుతుంది. ఈ కార్యక్రమనికి వస్తే పాత రోజులు నాకు గుర్తు వస్తున్నాయి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఒక లక్ష్యంతో, అంకిత భావంతో పని చేసే వారి సంఖ్య తగ్గుతుంది. బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ప్రజలకు అవసరం. నన్ను కూడా ఆత్మకథ రాయాలని అడిగారు.. నేను రాయను అని చెప్పాను. ఆత్మకథ రాస్తే చాలా నిజాలు చెప్పాల్సి వస్తుంది అని చెప్పాను. బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ అంటూ రాశారు. పుస్తక ప్రతులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ కు అందజేశారు. దత్తాత్రేయ తన 70 ఏళ్ల జీవిత పార్శ్వాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ గోవింద్ తో పాటు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, కాంగ్రెస్ నేతలు వీ హనుమంతరావు, కేకే, ఏపీ సీఎం, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఒడిశా గవర్నర్ హరిబాబు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అందెల శ్రీరాములు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): మామిడిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందేల శ్రీరాములు హాజరయ్యారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములునీ ఘనంగా స్వాగతించి, ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... తెలంగాణ సంప్రదాయం సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కడారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమోని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురూజని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల కార్యాచరణలో భాగంగా పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): వందరోజుల ప్రణాళికలో భాగంగా శనివారం నాడు పరిసరాలను పరిశుభ్రత వ్యర్థాల విభజనపై అవగాహన నిర్వహించారు. అదేవిధంగా కాలనీలో మైకు ప్రకటన, ఇంటింటికి అవగాహన ప్రచారాలు కాలర్ ట్యూన్లు, చెత్త ను వేరు చేయడం, కంపోస్టు ఉత్పత్తి,సైనేజ్ బోర్లును ఏర్పాటు చేయడం, పారిశుద్ధ్యం ప్రజారోగ్యం గురించి అవగాహన కల్పించారు. వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ లేకుండా వాణిజ్యం మిశ్రమ ఆస్తుల గుర్తింపు ట్రేడ్ లైసెన్స్ తో నివాస ఆస్తులను గుర్తించడం వాణిజ్య వినియోగంలోకి మార్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏబీసీ ప్రచారాలు వ్యర్థాలను సేకరించే వారి ప్రొఫైల్ నీటి మట్టాలలో క్లోరినేషన్ పరీక్ష వీధి విక్రేతల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు స్వయం సమూహ గ్రూపులకు బ్యాంకు లింకేజీ వీధి విక్రతల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు కార్యక్రమాలను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సరస్వతి హాజరు కాగా కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్ డి. వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, శంకర్, మౌనిక, వార్డు ఆఫీసర్లు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మై చోటా స్కూల్ ప్రారంభం : రచయిత్రి జాజుల గౌరీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గాంధీనగర్ "మై చోటా" స్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో ప్రారంభమై భారత దేశ వ్యాప్తంగా విద్య శాఖలు కలిగిన "మై చోటా స్కూల్" బ్రాంచ్ హైదరాబాద్ లో ప్రారంభించడం ఒక గొప్ప అవకాశం అని, విద్యార్థులకి విద్యను అందించడంలో ఈ సంస్థ భారతదేశవ్యాప్తంగా విశేషమైన కృషి చేసిందని స్థానికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉన్నత విద్యను తమ పిల్లలకు అందించడంలో అద్వితీయమైన బాటలు వేస్తారని, విజయలక్ష్మి ని ఆయన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్ గుప్తా ప్రముఖ వ్యాపారవేత్త రజంన్ జా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్,జంగయ్య షర్మిలి కైలాష్, జాజుల గౌరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు "మై చొటా స్కూల్" నిర్వాహకులు విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థుల ప్రారంభ దశ అతి ముఖ్యమైనదని, విద్యార్థుల మానసిక వికాసంతో పాటు ఆటపాటల ద్వారా చదువు వైపుకి విద్యార్థులను మళ్ళించడం తమ స్కూలు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలపడం జరిగింది.

# నందివనపర్తిలో ఘనంగా ఆత్మీయ సమ్మేళన సభ



యాచారం, మేజర్ న్యూస్(జూన్ 8):తాము చదువుకున్న నంది వనపర్తి ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు 2005-06 పదవ తరగతి విద్యార్థులు గత స్మృతులను తలుచుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 2005 -06 పూర్వ విద్యార్థులు తమకు చదువు నేర్పిన గురువులను అతిథులుగా ఆహ్వానించి, పుష్పాలతో పాద సేవ చేస్తూ, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి, గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఎన్నో తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నామని, మధుర స్మృతులు మదిలో మెదులుతున్నాయని, కల్లాకపటం లేని చిన్ననాటి జ్ఞాపకాలు తలుచుకుంటే అంతులేని ఆనందం కలిగిందని, 20 సంవత్సరాల తర్వాత తమకు చదువు చెప్పిన గురువులను కలవడం, తోటి విద్యార్థులను కలవడం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2005-06 నంది వనపర్తి పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తూరు, మేజర్ న్యూస్ ( జూన్ 08): కొత్తూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1998%-%99 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని పాపిరస్ రిసార్ట్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు పద్మ, బిక్షపతి, నారాయణలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదపూజతో గురుభక్తిని చాటుకున్నారు.అనంతరం తమ పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that **ARVY CINEMAS and PURIMETLA THIMMAPPA NAIDU** have jointly produced a film titled "ARI (MY NAME 18 NOBODY)," directed by V. Jayashankarr, featuring Anasuya Bharadwgi, Sai Kumar, Vinod Varma, Surya, Subhalekha Sudhakar, VIVA Harsha, Srikanth Iyengar. PURIMETLA THIMMAPPA NAIDU holds the exclusive worldwide rights to distribute, exhibit and exploit the film **"ARI (MY NAME IS NOBODY)"** across all platforms, including OTT, Satellite, Television, Cable Television, Dubbing, and Theatrical rights. **(1)** Any individual or entity, other than PURIMETLA THIMMAPPA NAIDU, who has released, sold, distributed, exhibited, exploited or is attempting to release, distribute, exhibit, exploit, sell the film "ARI (MY NAME IS NOBODY)" along with those involved, will be in direct violation of PURIMETLA THIMMAPPA NAIDU's exclusive rights and shall be held fully liable for legal, civil, and criminal action, as deemed appropriate by law. **(2)** Any individual or entity, other than PURIMETLA THIMMAPPA NAIDU, who has released, sold, distributed, exhibited, exploited or is attempting to release, distribute, exhibit, exploit, sell the film "ARI (MY NAME IS NOBODY)" along with those involved, will be in direct violation of PURIMETLA THIMMAPPA NAIDU's exclusive rights and shall be held fully responsible and liable for PURIMETLA THIMMAPPA NAIDU's full investment and potential profits of Rs. 25,00,00,000 (Rupees Twenty Five Crore). All rights are strictly reserved by PURIMETLA THIMMAPPA NAIDU.

**Sd/- M. SRINIVASA SWARUP**
**Advocate**
Villa No.74, Vessella Meadows,
Opp: Taramati Baradari,
Ibrahimbagh-500031, Hyderabad
**PH.No: 98481-85566**

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : బసవపున్నయ్య

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కాప్రా, మేజర్ న్యూస్:జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘం మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి బసవపున్నయ్య అన్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన టిడబ్ల్యూ జెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్ట్ లకుఅక్రిడిటేషన్ కార్డులు, మంజూరు చేయలేదని,

పేరుకు హెల్త్ కార్డులు ఇచ్చినా, అవి పనిచేయడం లేదని, ఇండ్ల స్థలాలు ఊసే లేదని విమర్శించారు. జర్నలిస్టులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని, చిన్న పత్రికల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ, సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మా రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రోజా రాణి, ఉప్పల్ కార్యదర్శి వి. రామ చంద్రమూర్తి, నాయకులు డి శ్రీనివాసరావు, డి.కిరణ్ కుమార్ రావు, వెంకట్, కీర్తి శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుచి, నాణ్యతతోనే ఆదరణ : మందముల పరమేశ్వర్ రెడ్డి

## ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద -ఎస్ ఎల్-9 హెూటల్ ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్: రుచి, నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందిస్తే హెూటల్ కు వినియోగదారుల ఆదరణ మెండుగా ఉంటుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భారత్ నగర్ వాసులు ఈగ నవీన్ ముదిరాజ్,గొరిగ శివాజీ కురుమ, భారత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్ ఎల్

,-9 హెూటల్ ను ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ హెూటల్ దినదినాభివృద్ధి చెందాలని కోరుతూ హెూటల్ నిర్వాహకులకు ఆయన శుభాభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, రఘుపతి రెడ్డి, బీమ్ సేన్, గొరిగ చంద్రయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారి నిర్వహించిన వాస్క్యులర్ యాక్సెస్ వర్క్‌షాప్, ఆరీట్ హాస్పిటల్స్ విజయవంతంగా నిర్వహణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఆరీట్ హాస్పిటల్ లో, వాస్కులర్ సొసైటీ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో, జూన్ 7,8 తేదీలలో దేశంలో మొదటిసారిగా ప్రత్యేకంగా వాస్కులర్ యాక్సెస్ మీద ఆధారపడి ఒక ప్రాక్టికల్ వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వాస్కులర్ సర్జన్లు, నెఫ్రాలజిస్టులు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ నుండి పీజీ వైద్య విద్యార్థులు సహా 60 మందికి పైగా పాల్గొన్నారు. దయాలిసిస్‌కు అవసరమైన వాస్కులర్ యాక్సెస్ పద్ధతుల్లో త్రుటిలో కూడిన నైపుణ్యం పెంపొందిం చేందుకు ఈ శిక్షణ నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్ ప్రత్యేకత ఏంటంటే,ప్రతి పార్టిసిపెంట్ కు ఒక ఫ్యాకల్టీ సభ్యుడిని ప్రత్యేకంగా కేటాయించి, తత్వబోధ( థియరీ) కాకుండా ప్రత్యక్షంగా (ప్రాక్టికల్‌గా) నేర్పించడం. ఈ వర్క్‌షాప్‌కు కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించిన డాక్టర్ చంద్రశేఖర్ చెవుటూరు, ఆరీట్ హాస్పిటల్ లో వాస్కులర్ మరియు ఎండోవాస్కులర్ సర్జరీ విభాగానికి హెడ్‌గా ఉన్నారు.మొదటి రోజు – శాస్త్రీయ సెషన్లు ఇంటరాక్టివ్ ప్యానల్స్ జరిగాయి. ఏవి ఫిస్టులా సృష్టి యొక్క మూల సూత్రాలు, అల్ట్రాసౌండ్ సహాయంతో సైట్ అసెస్మెంట్, వాస్కులర్ యాక్సెస్‌లో ఎదురయ్యే క్లిష్టతల నిర్వహణ, స్టెనోసిస్ చికిత్సలో డ్రగ్ కోటెడ్ బెలూన్ల వినియోగం, లింబ్ ఇస్కీమియాకు స్టెమ్ సెల్ థెరపీ, బ్లాక్ అయిన లేదా విఫలమైన యాక్సెస్ లను పునరుద్ధరించు సాంకేతికతలు రెండవ రోజు పూర్తిగా ప్రాక్టికల్ సెషన్లకే అంకితమైంది. రేడియో సెఫాలిక్, బ్రాకియోసెఫాలిక్ ఏవి ఫిస్టులాలు, గ్రాఫ్ట్ లు, ఫిస్టులోప్లాస్టీ, క్యాథెటర్ ప్లేస్‌మెంట్, సిమ్యులే షన్




ఆధారిత శిక్షణతో అప్‌టుడేట్ టూల్స్, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ప్రోటోకాల్ ప్రాక్టీస్ చేయడానికి అవకాశం కల్పించారు.

డాక్టర్ చంద్రశేఖర్ చెవుటూరు మాట్లాడుతూ, "దయాలిసిస్‌కు సరైన వాస్కులర్ యాక్సెస్ అత్యంత కీలకం. కానీ చాలామంది వైద్యులకు ఇది చేతకాకుండే ఉంటుంది. అందుకే ఈ వర్క్‌షాప్ ద్వారా తక్కువ సమయంలో అధిక నైపుణ్యం అందించేలా శిక్షణ ఇవ్వడమే మా లక్ష్యం."డాక్టర్ విజయేందర్ రెడ్డి, చైర్మన్, ఆరీట్ హాస్పిటల్స్ అన్నారు"ఈ తరహా శిక్షణల వల్ల దయాలిసిస్ ఫలితాల్లో మెరుగుదల వస్తుంది. ఇది భారతదేశంలో వైద్య విద్యా వ్యవస్థకు మేలు చేసే ముందడుగు."ప్రభాకర్ రాజు కొండా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ "ఆరీట్ హాస్పిటల్స్ ఎప్పుడూ నైపుణ్యం, సహకారం ఆధారిత వైద్య ఉత్తమతను నమ్ముతాయి. ఈ వర్క్‌షాప్ మన మిషన్‌కు అద్దం పడుతోంది అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వాసు గుట్ట, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్, హెచ్ఓడీ %-% క్రిటికల్ కేర్ మెడిసిన్ పాల్గొన్నారు.

# కలిసి పనిచేసి సమస్యలను పరిష్కరించు కుందాం ..

## తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీ పి ఈ ఈ ఓ ఏ ) హైదరాబాద్, యూనియన్ సర్వసభ్య సమావేశం ఆదివారం కోఠి, ఎస్వీఎం గ్రాండ్ హెూటల్లో నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి ఆఫీసర్లు పెద్ద సంఖ్యలో హాజరై అసోసియేషన్ నిర్మాణం మరియు భవిష్యత్ కార్యచరణ ప్రణాళికలపై విపులంగా చర్చించారు. భవిష్యత్తు కార్యాచరణ నిమిత్తం స్టీరింగ్ కమిటీనీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఇవ్వవలసిన వినతులు, ఉద్యోగుల హక్కులు మరియు విధుల నిర్వహణ చేపట్టాల్సిన కార్యక్రమాలను కలిసి పనిచేసి పరిష్కరించుకుందామని తీర్మానించారు.

ఈ సమావేశంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బి. జనార్ధన్, మాజీ అధ్యక్షులు రాంరెడ్డి, రిటైర్డ్ ఏ ఈ ఎస్ లు నర్సింహారెడ్డి, విజయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కపిల్ రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సురభి రమేష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఈస్ట్ సాయి నగర్ సాయిబాబా మందిరం అధ్యక్షులు ఎన్ కపిల్ రాజు జన్మదిన సందర్భంగా సురభి రమేష్ రావు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురభి రమేష్ రావు మాట్లాడుతూ నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని మనస్ఫూర్తిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల పద్మ, సత్య వర్ధన్ రావు, సుభాష్ రెడ్డి, రామకృష్ణా చారి , బాల్రాజ్, శంషుద్దీన్, నిఖిల్ పాల్గొన్నారు.



గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సత్యవతిని ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుకానగర్ లోని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-కాప్రా, మేజర్ న్యూస్

# కాస్మో డెంటల్ గ్రూప్ ఫ్రాంచైజీ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో కొత్తగా కాస్మో డెంటల్ గ్రూప్ ఫ్రాంచైజీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహ స్వామి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ డెంటిస్టులు, విద్యావేత్తలు ఈ వేడుకలో పాల్గొన్నారు. వేగంగా విస్తరిస్తున్న కాస్మో డెంటల్ గ్రూప్ తన ఫ్రాంచైజీ ఓన్డ్ ఫోన్ ఫ్రాంచైజీ ఆపరేటెడ్ విధానంలో నగరంలో ఐదు కొత్త క్లినిక్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రసిద్ధ డెంటల్ నిపుణులు కాస్మో డెంటల్ గ్రూప్‌లో భాగమయ్యారు. అమీర్‌పేటలో డాక్టర్ అరవింద్ యూడీ ఇంప్లాంట్ వైద్య నిపుణుడిగా, బోడుప్పల్‌లో ప్రొఫెసర్ డాక్టర్ భద్రరావు మైక్రోఎండోడాంటిస్టుగా, అత్తాపూర్‌లో డాక్టర్ అజయ్ మోహన్ పిల్లల దంత చికిత్స నిపుణుడిగా, మెహిదీపట్నంలో డాక్టర్ సునీల్ మంగళం క్లినికల్ ఎండోడాంటిస్టుగా, నల్లగండ్లలో డాక్టర్ అర్చన డిజిటల్ డెంటిస్ట్రీ నిపుణురాలిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ కాస్మో డెంటల్ గ్రూప్ ఒక బ్రాండ్‌గానే కాకుండా అత్యుత్తమ డెంటల్ నిపుణులను ఒకే చోట సమకూర్చే వేదికగా నిలుస్తోందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో రోగులకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లినికల్ మాస్టర్‌షిప్ ప్రోగ్రాం పూర్తి చేసిన యువ డెంటిస్టులను సన్మానించారు. భారతీయ డెంటల్ రంగానికి కొత్త ఒరవడిని తీసుకురావడమే తమ దృష్టాంతరమని కాస్మో డెంటల్ ప్రతినిధులు తెలిపారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు : మేకల రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని బీఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నేత మేకల రాముయాదవ్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున్ నగర్ లోని గంగపుత్ర భవన్ లో 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేకల రాముయాదవ్, గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..చిన్ననాటి నుంచే కష్టపడి, ఇష్టంతో బాగా చదువుకోవాలని అప్పుడే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థు లను ఆయన అభినందిస్తూ,ఆల్ దీ బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మ బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఆదిశంకర్, ట్రెజరర్ ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు బైరు అనిల్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చింతల్‌లో లెమన్ రిడ్జ్ హెూటల్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





కొంపల్లి, మేజర్ న్యూస్ : ఆర్గానిక్ కూరగాయాలను రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసేలా హెూటల్ రంగం నిర్వాహకులు ఆలోచించాలని కోరారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం చింతల్ లో ఏర్పాటు చేసిన లెమన్ రిడ్జి హెూటల్ మూడో బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఏసీపీ హనుమంతరావు, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, కాంగ్రెస్ యువనేత గాదె శివచౌదరి, జీవీ సత్యనారాయణ, ఓరుగంటి శ్రీనివాస్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా లెమన్ రిడ్జ్ హెూటల్ ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడాలన్నారు. రుచి, శుభ్రతగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉన్న ధరలో ఉంటే అవే వినియోగదారులను రప్పించుకొంటాయని చెప్పారు. ఈ మూడు శాఖలే కాదు.. రానున్న రోజుల్లో మరెన్నో శాఖలు ప్రారంభించాలని.. దిన దినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నానని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు. హెూటల్ నిర్వాహకులు వింజం నారాయణ, శ్రీనివాసరెడ్డి, విజయ్ మీడియాతో మాట్లాడారు. కూకట్ పల్లిలో లెమన్ రెడ్డి హెరిటల్ తొలి బ్రాంచ్ ను ప్రారంభించి మూడేళ్లు అవుతోందని చెప్పారు. ఆ తర్వాత ఫిబ్రవరి 2025లో రెండవ శాఖ కె.పి.హెచ్.బిలో ప్రారంభించామని తెలిపారు. అలా ప్రారంభమైన మా ప్రయాణం తక్కువ సమయంలోనే మూడో బ్రాంచ్ ను ఇప్పుడు బాలానగర్ చింతల్ లో ప్రారంభించామని చెప్పారు. మధ్య తరగతి ప్రజలకు మంచి రుచికరమైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించడమే మా ఉద్దేశ్యం అన్నారు నిర్వాహకులు. చింతల్ బ్రాంచ్ లో 30 రూములున్నాయి. ఒక బ్యాంకెట్ కెట్ హాల్, 70 మంది కూర్చోవడానికి వీలుగా రెస్టారెంట్ ఉన్నాయి. మరో మూడు నెలల్లో హైటెక్ సిటీలో ఇంకొక బ్రాంచ్ ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇలానే వచ్చే రెండేళ్లలో మరికొన్ని బ్రాంచ్ లు ప్రారంభించాలని సంకల్పించాం. రుచి నాణ్యతలోనే కాదు సౌకర్యాల కల్పనలో లెమన్ రిడ్జ్ హెూటల్ చూపే చొరవ చూసి కస్టమర్ దేవుళ్లు వస్తున్నారు. త్రీస్టార్ హెరీటల్, ఫోర్ స్టార్ సర్వీస్ లు ఇస్తున్నాం. లోపల ఉండే సౌకర్యాల కల్పనలోను మనం ఎక్కడా రాజీ పడటం లేదు. ఖర్చు ఎక్కువైనా కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా ముందుకు వెళుతున్నాం. రానున్న రోజుల్లో పకృతి సహజంగా పండే కూరగాయలు, ఆకుకూరలను హెూటల్ లో వినియోగించాలనేది మా ఆలోచన. పెద్దల ఆశీస్సులు, కస్టమర్ల ఆశీస్సులు ఉంటే మేము మరింతగా సేవలు అందిస్తామని చెప్పడానికి సంతోషంగా ఉంది. మా ఆహ్వానాన్ని మన్నించి పారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర పెద్దలు, మా అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ యాజమాన్యం పేరు పేరునా ధన్యవాదములు అని తెలిపారు.

# 10న హిందీ ప్రచార సభ 90 వసంతాల వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో హిందీ భాషాభివృద్ధికి విశేష కృషి జరిపి, అనేక వేల మందిని అధ్యాపకులుగా తీర్చిదిద్దిన హిందీ ప్రచార సభ (హైదరాబాద్ సంస్థ )90 వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్ గైబు వల్లి, అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదవ్ కావడేలు కోరారు. ఈనెల 10న (మంగళవారం) జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరంలో నాంపల్లి స్టేషన్ రోడ్డులో గల హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఈ వేడుకలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను ఆదివారం హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యే కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు ,సెంట్రల్ హిందీ డైరెక్టర్ (కేంద్రీయ హిందీ సంస్థ ఆగ్రా సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్) ప్రొఫెసర్ సునీల్ బాబురావు కులకర్ణి తదితరులు హాజరవుతున్నారని వివరించారు. ఉత్సవాల సందర్భంగా అతిథుల చేతుల మీదుగా హిందీ భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన వారికి హిందీ సేవా ప్రతిభా పురస్కారాలు, పాఠశాల , కళాశాల స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలకు ప్రశంసా పత్రం, మెడల్ , బహుమతి ప్రధానం చేయనున్నామని వివరించారు. హిందీ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, హిందీ భాషాభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ పరీక్ష సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురి, కోశాధికారి గిరిధర్ రావు, స్పెషల్ ఆఫీసర్ శృతికాంత్ భారతి, వివరణ్ పత్రిక సంపాదకురాలు డాక్టర్ సుష్మా దేవి, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు కే.రామచందర్ , కార్యదర్శి ఏకే రాజు, మిలింద్ ప్రకాశన్ అధినేత విభా భారతి, కార్యాలయ కార్యదర్శి కే. వెంకటేశ్వర్లు ,రిజిస్ట్రార్ నామ్ దేవ్ వాగ్మాడే , శివలింగం గౌడ్, మాయ పాండే తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కపిల్ రాజ్ జన్మదిన వేడుకలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కపిల్ రాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్, నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టొరేషన్ యునైటెడ్ ఫ్రంట్ సౌత్ ఇండియా ఇంచార్జ్ మాచన రఘునందన్ లు కపిల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో రాష్ట్రం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిగా కపిల్ రాజ్ అని అన్నారు. స్నేహసిలి మధుర స్వభావం కలవారు అని కపిల్ రాజ్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఎన్నో ఉన్నత స్థానాలకు ఎదుగుతూ ఉండాలని ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు రామస్వామి, నవాజ్, సుధాకర్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు సుధాకర్, శంషాద్దీన్, పద్మ, రమేష్ రావు, సత్య వర్ధన్, సుభాష్ రెడ్డి. టీఎన్జీవో రాష్ట్ర సెక్రెటరీ జి చందు, గంగారాం యాదవ్, మహేష్ యాదవ్ రాజు, శివ, మల్లేష్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## రానా ప్రతాప్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ) అధ్యక్షుడు రాణాప్రతాప్ సూరగన జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు లు రాణా ప్రతాప్ సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా కురుగంటి కళాక్షేత్రం 28వ వార్షికోత్సవం!!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కురుగంటి కళాక్షేత్రం, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో 28 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. 'శ్రీకృష్ణలీలామృతం' నృత్యరూపకాన్ని ప్రదర్శించారు.నృత్యగురువు కురుగంటి రాధిక కొరియోగ్రఫీ నిర్వహించారు. కే.సుదర్శన్, కే.రాధిక ,డా.కుందనిక–ఈ వేడుకను సమన్వయం చేసారు.జూనియర్స్, సబ్‌జూనియర్స్,బిగిన్నర్స్,న్యూజాయినర్స్ ,సీనియర్స్ –మొత్తం 50మంది బాలలు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. డా.వంశీ రామరాజు,ఓలేటి రంగమణి, వై.మల్లేశ్వర్,డా.కావూరి శ్రీనివాస్, తంగిరాల నరేశ్,డా.సంకేపల్లి భారత్ అతిథులుగా పాల్గొన్నారు. పలు రంగాలకు చెందిన వారికి రత్న పుర స్కారాలను ప్రదానం చేసారు. అవార్డు గ్రహీతలు వీరే–డా.బి.చంద్రకాంత్ రావు,వేముగంటి శ్రీధరాచార్య, డా.ఎండీ రఫీ, వాణి రమణ, టి.శ్రీధర్ .డా.కే.కుందనిక, ఏ.శ్రేయ, ఆర్.ప్రియాంక –(సీనియర్స్) ప్రదర్శించిన నృత్యాంశాలు విశేషంగా అలరించాయి.సాహితీచందన, రాజేశ్, సురభి దినకర్, జే.సుధీర్, ఉమేశ్‌లు ఈ వేడుకను విజయవంతం చేసారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం :పదిలంబి కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని లింగోజిగూడ డివిజన్లో 300 మంది కార్మికుల తో కలిసి స్పెషల్ శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మూడు రోజులపాటు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో చెత్తాచెదారం తో పాటు పిచ్చి మొక్కలను తొలగించనున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సేవాలాల్ మరి ఇతర అధికారులు పాల్గొని స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం పదిలం అని, ప్రతి కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాలనీలలో పరిశుభ్రత పాటించే విధంగా అధికారులకు సహకరించాలని కోరారు. కాలనీ సంక్షేమ సంఘాలు ప్రతి ఒక్కరూ పాల్గొని కాలనీలో ఉన్న చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తీసివేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఏహెచ్ఎంఓ నగేష్ నాయక్ వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణ మన ధ్యేయం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జీవనది ఉమర్ ఆలీషా రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట, జీవనది ఫౌండేషన్ సంయుక్తంగా ముషీరాబాద్ హై స్కూల్ అండ్ హాస్టల్ విద్యార్థులకు ప్లాస్టిక్ పై పర్యావరణం పై అవగాహన కల్పించి పర్యవరణం పై పనిచేసే వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే ఇంకా సమాజం ముందుకెళ్తుందని డాక్టర్ విజయ రంగా తెలియచేశారు. ప్లాస్టిక్ రహిత బ్యాగ్లు పంపిణీ చేసి హాస్టల్ ఆవరణలో పండ్ల మొక్కలను నాటిన లైన్స్ విజయ రంగా , జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ, హేమలత రెడ్డి, వాణి, చంద్రమౌళి, సతీష్ శ్రీధర్ ఈశ్వరి పాల్గొన్నారు.

# వయోజన విద్యాశాఖ ఉద్యోగుల సేవలు అభినందనీయం: పి. విజయ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వయోజన విద్య విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ ఓల్డ్ సిఐబి క్వార్టర్స్ కమ్యూనిటీ హాల్ యందు సుభాష్ ఆధ్వర్యంలో కన్వీనర్ గా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన వయోజన విద్యాశాఖ ఉద్యోగులు, ప్రస్తుతం పని చేస్తున్నవారు హాజరైనారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో.డిజిటల్ డైరెక్టర్ ఆవిష్కరించిన కరదీపికను అతిథుల చేతుల మీదుగా అందించారు. విశేష సేవలు అందించిన వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి రాజయ్య జానపద కళాకారుడు వయోజన విద్య, సామాజిక ప్రేరణ గీతాలు ఆలపించినారు. సమావేశమునకు తాటి వీరేశం అధ్యక్షత వహించినారు. అతిథిగా చావా సుబ్బారావు, నిర్వాహకులు నరహరి, పెంట రెడ్డి, వరదాచార్యులు ,ప్రసాద్ తదితరులు హాజరయ్యారు . ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పి .విజయ రెడ్డి ని వేదికపై ఘనంగా సన్మానం చేశారు. మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ సేవలు మరువలేనివి అని సమాజంలో వారి కృషి అభినందనీయమని తెలిపినారు. కీర్తిశేషులు పి.జనార్ధన్ రెడ్డి విద్య పట్ల ఎంతో ఆసక్తికరపరిచే వాళ్ళని విద్యావంతులందరినీ గౌరవించే వారిని తెలిపినారు. ఆనాటి నుండి ఈనాటి వరకు వయోజన విద్యాశాఖ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు సహకరిస్తున్నామని తెలిపారు. అక్షరాస్యత ప్రాముఖ్యతను గురించి మహిళ సాధికారత గురించి వివరించినారు. వయోజన విద్యాశాఖ ద్వారా సామాజిక మార్పు సాధ్యమైందని అన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మెరుగైన వైద్య సేవలను ముంగిటకు తెస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ సూచించారు. ఆదివారం అసరా డయోగ్నస్టిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మల్కాజిగిరి మజీద్ లో ఏర్పా టు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ...వైద్యం ఖరీదై పోతున్న ఈ తరుణంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన ఇలాంటి వైద్య శిబిరాలతో ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. ఈ వైద్య శిబిరం లో బీపి, కంటి పరీక్షలు, షుగర్ టెస్ట్ లు, కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్ర మంలో మజీద్ కమిటీ సభ్యులు ఎండి హైమ ద్, కరిముల్లా, ఆజాజ్, అల్తాఫ్, మాజీద్, ముస్తాఫ్, నయూమ్, నవి భాష,శివ, యాదగి రి, కాంగ్రెస్ నాయకుడు సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

# శివాజీ రాకతో దేశవ్యాప్తంగా హైందవ భావజాలం ప్రజ్వరిల్లింది

నిజాంపేట్ మేజర్ న్యూస్ : హిందూ అస్తిత్వం తుడిచిపెట్టుకుపోతున్న సమయంలో శివాజీ నేతృాఎత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడి, బలవంతులైన శత్రువులను సైతం ఓడించి హిందువుగా నిలబడి ఛత్రపతిగా సామ్రాజ్యాన్ని పరిపాలించసాగాడు. భవిష్యత్ తరాలకు శివాజీ ఒక ఆదర్శాన్ని సాధించి చూపించాడు. అసాధ్యంగా కనిపించే ఎలాంటి లక్ష్యాన్నయినా సాధించడం సాధ్యమే అని నిరూపించాడు ఛత్రపతి శివాజీ మహారాజ్. ఆదివారం 352 వ హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కోతి బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల గుండా హిందూ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ ఎస్ ఎస్) పిలువుమేరకు శోభాయాత్ర ఘనంగా జరిగింది. భారతదేశంలో హిందువులందరూ అరబ్, మొగల్ మతోన్మాద ఇస్లాం పాలకుల దారుణాలకు దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు ఒక ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జ్యేష్ట శుద్ధ త్రయోదశి రోజును మన దేశమంతా హిందూ సామ్రాజ్య దినోత్సవంగా వైభవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటాం. ఈ శోభాయాత్రలో డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, మధు జీ, కంతేటి సుబ్బారావు, సత్య కాటేపల్లి, రచ్చ చక్రధర్,



లక్ష్మీ రామారావు, బిక్షపతి యాదవ్, శేషారావు, నరేంద్ర చౌదరి, శ్రీనివాస్ గుప్తా, దాసి నాగరాజు, సుమన్ రావు, కిశోర్, వెంకటేశ్, కౌశిక్ నాయుడు, లింగారెడ్డి, వినీత్, అశోక్, భారతి, శిల్ప, కల్యాణి, సూర్య నారాయణ, డాక్టర్ వెంకన్న, జనార్ధన్ రెడ్డి, మధుసూదన్, రాజశేఖర్ రెడ్డి, బాలాజీ నాయక్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున రామకృష్ణకు ఇ69 న్యూస్ అవార్డు !



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃడిజిటల్ మీడియా రంగంలో ఆదూరి గ్రూప్ డైరెక్టర్ మల్లికార్జున రామకృష్ణకు ఇ69 న్యూస్ అవార్డును అందుకున్నారు.ఇ69 న్యూస్ ఐదవ వార్షికోత్సవం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టుగా,పొలిటికల్ ఎనలిస్టుగా రామకృష్ణ ప్రతిభ చాటుతున్నారు. 22సంవత్సరాలుగా ఐటీ రంగంలో విశేష కృషిచే సారు. కార్పొరేట్సోషల్ సర్వీస్ కేటగిరిలో సామాజి కసేవలు అందించారు రామకృష్ణ. పేద విద్యార్థులకు సాంకేతిక శిక్షణఇచ్చారు.ఢిల్లీలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నుండి ఇటీవలే వీరు విశ్వకర్మ లీడర్అవార్డును అందుకోవడం విశేషం. తనకు ఇ69 అవార్డు రావడం పట్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు.

# శివారెడ్డి నగర్ మెయిన్రోడ్డులో స్కూల్ ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ మండలం కుంట్లూరు కొలను శివారెడ్డి నగర్ మెయిన్ రోడ్డుపై చైల్డ్ మేట్ ప్లే స్కూల్ను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు సామ రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హాలులో సభా కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలతో మ్యాజిక్ షో నిర్వహించారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు హాజరై కొత్తగా ప్రారంభమైన స్కూల్ను చూసి అభినందనలు తెలిపారు. అతిథులకు నిర్వాహకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి రోడ్డులోని ఎల్లారెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ ఫిజియోథెరపీ క్లినిక్ను జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో నరాలకు సంబంధించిన సమస్యకు, కొన్ని ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ చాలా బాగా ఉపయోగపడుతుందని, ప్రజలకు అందుబాటులో ఈ క్లినిక్ను ఏర్పాటు చేసిన యజమానులను అభినందించారు. కార్యక్రమంలో క్లినిక్ యజమానులు డాక్టర్ పి.లక్ష్మి,డాక్టర్ శ్యామల, బీజేపీ నాయకులు సాయిలు గౌడ్, మోహన్ రెడ్డి, రంగారెడ్డి, వెంకటరమణ గౌడ్, నక్క రాజేష్, కిరణ్ కుమార్, సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పీవీఎల్ నాలుగో సీజన్ వేలంపాట

## శిఖర్ సింగ్ ను రూ.16లక్షలకు దక్కించుకున్న హైదరాబాద్ బ్లాక్ హాక్స్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్ వేలంపాట అట్టహాసంగా జరిగింది.ఇందులో కాలికట్ కు చెందిన స్థానిక ఆటగాడు షమీముద్దీన్ ను కాలికట్ హీరోస్ జట్టు అత్యధికంగా రూ.22.5 లక్షలకు, చెన్నై బ్లిట్జ్ జట్టు వినీత్ ను రూ.22.5లక్షలకు దక్కించుకున్నాయి. వేలంపాటలో పాల్గొన్న బ్లాక్ హాక్స్ జట్టు ప్లాటినం కేటగిరీకి చెందిన శిఖర్ సింగ్ ను రూ.16లక్షలకు దక్కించుకున్నట్లు పేర్కొంది.ఈ విషయమై జట్టు ప్రతినిధులు మాట్లాడుతూ శిఖర్ తో పాటు రూ.11.5లక్షలకు అమన్ కుమార్ ను, రూ.5.75లక్షలకు దీపు వేణుగోపాల్ ను ఎంచుకున్నామన్నారు.ఈ వేలంపాటలో తమతో పాటు బెంగళూరు టార్పెడోస్, కోల్ కతా థండర్ బోల్ట్స్, కొచ్చి బ్లూ స్పైకర్స్, అహ్మదాబాద్ డిఫెండర్స్,ఢిల్లీ తూఫాన్స్ జట్లు పాల్గొన్నాయన్నారు.వివిధ ఆటగాళ్ళను వేలంపాటలో ఆయా జట్లు దక్కించుకున్నాయని తెలియజేశారు.

# కాసుబాగ్ భూబాధిత రైతులకు అండగా-శ్రీరాములు

▶▶ అందెలరైతులపై దాడి చేస్తే ప్రతిదాడి తప్పదు - శ్రీరాములు ▶▶ భూ కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి... అందెల

▶▶ డిమాండ్ఏసిపి గారి హామీతో ఆందోళనను విరమించుకున్న రైతులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 08): రైతులపై దాడులు చేస్తే ప్రతి దాడి తప్పదని, బాధిత రైతులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు అండగా నిలిచారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం సర్వేనెంబర్ 119(613) లో గల కాసుబాగ్ రైతులకు సంబంధించిన భూములను అక్రమంగా కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి రౌడీలు, గుండాలతో కాపలా ఏర్పాటు చేసి అడ్డు వచ్చిన రైతులపై దాడులు చేస్తూ బెదిరిస్తున్నారని, బాధిత రైతులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు దృష్టికి రావడంతో ఆదివారం ఉదయం శ్రీరాములు రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమానికి బయలుదేరారు. బయలుదేరే క్రమంలో శ్రీరాములు ని ఏసీపీ మరియు వారి సిబ్బందితో కలిసి అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంతో వెంటనే బాధిత రైతులు మరియు బిజెపి నాయకులు శ్రీరాములు నివాసానికి పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... అమాయకమైన రైతుల భూములను అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే రైతులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి ప్రతి దాడి ఉంటుందని కబ్జాదారులకు శ్రీరాములు హెచ్చరించారు. శాంతియుతంగా ఉన్న ప్రాంతాన్ని కొందరు భూ బకాసురులు నాశనం చేసే కుట్రలు జరుగుతున్నాయని, గ్రామస్తులందరూ పార్టీలకతీతంగా రైతులకు అండగా నిలవాలని కోరారు. అనంతరం ఏసిపి రైతులకు అతి తొందరలో న్యాయం జరిగే విధంగా చూస్తామని, రైతుల భూముల నుండి బౌన్సర్లను లేకుండా చేస్తామని, రైతుల భూములలో వ్యవసాయం చేసుకునే విధంగా వెసులుబాటు కలిగిస్తామని హామీ ఇవ్వడంతో శ్రీరాములు రైతులు ఆందోళనను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎంసి బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, బిజెపి కార్యకర్తలు యువకులు, అభిమానులు బాధిత రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

▶▶ కళ్యాణం తిలకించి, స్వామి వారి దర్శనం చేసుకున్న మామిడిపల్లి గ్రామస్తులు ▶▶ ముఖ్య అతిథులుగా పాల్గొన్న అందేలా శ్రీరాములు







జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో దొంతరాల గుట్టపై శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈనెల 3న గురువారం దొంతరాల గుట్టపై మల్లన్న స్వామి ఆలయంలో ప్రారంభమైన శ్రీ మల్లికార్జున స్వామి సహిత కేతమ్మ చౌడలమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి మహిళలు ఊరేగింపుగా పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారికి బోనాలు సమర్పించారు. ఆదివారం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించి, ఒగ్గు కళాకారులచే సూర్య బోనం, అగ్ని గుండాలు, గొలుసు తెంపుట కార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి గడప కడగడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్, ఆలయ ముఖద్వారం నిర్మాణ దాత మారబోయిన రాజు యాదవ్, షేర్ లింగంపల్లి,పటాన్ చెరువు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్ లను ఆలయ నిర్వాహకులు యాతం పవన్ కుమార్ యాదవ్, పేర మోని నరేష్ యాదవులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, బండారి గోపాల్ యాదవ్, గుర్జని గణేష్ గౌడ్, లీక్కీ శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్ యాదవ్, అశోక్ ముదిరాజ్, మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి, మహేందర్ యాదవ్, దశరథ్, శంకరయ్య యాదవ్, ఎలగ పల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

- ప్రతి కార్యకర్త ఒక్కో మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడండి - స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:9): మండల కేంద్రము లో నీ ఆర్యసమాజం లో బి జే పి మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో ఆదివారం నాడు జరిగిన సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సొల్కం రెడ్డి పాల్గొన్నారు. సోల్ కమ్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను ఉద్దేశించి రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనచేద్దాం అని ఆయన అన్నారు. మన దేశ ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ను లబ్దిదారులకు పంపిణీ జరుగుతుందా అని ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలన్నారు. మన దేశ ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేశారని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ కూర్మయ్య. గంగా బస్వరాజ్. శ్రవణ్ కుమార్. గొల్ల రాజు. నర్సింలు. నవీన్. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు అండగా ఏఎమ్ సి మాజీ చైర్మన్

▶▶ కిడ్నీ సంబంధిత వ్యాధి, పక్షవాతంతో మంచం పట్టిన నిరుపేద దళిత కుటుంబానికి ఏనుక శేఖర్ వైద్య ఖర్చులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసిన బి.కె.ఆర్ ▶▶ అనారోగ్యంతో పాటు ఇల్లు కూలి ఇబ్బందుల్లో ఉన్న శేఖర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామి



మాడ్గుల, మేజర్ న్యూస్( జూన్ 08): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఏనుక శేఖర్ నిరుపేద దళితకుటుంబికుడు. ఆయన గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు పక్షవాతం తో బాదపడుతూ మంచం పట్టి వైద్యానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు కొల్కులపల్లి మాజీ వార్డు సభ్యులు ఏనుక శ్రీశైలం ద్వారా తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి చలించిపోయారు. ఈ మేరకు ఏఎమ్ సి మాజీ చైర్మన్ ఆదివారం బాధితుడి కుటుంబీకులను స్వగ్రామమైన కొల్కులపల్లికి పిలిపించి శేఖర్ వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో బాధిత కుటుంబీకుల ఇల్లు కూలిపోవడంతో స్పందించిన బికెఆర్ శేఖర్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న ఆ నిరుపేద దళిత కుటుంబీకులంతా ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు ఏనుక శ్రీశైలం, చెన్నకేశవులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 08): బీఆర్ఎస్ పార్టీకి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాలమృతి తీరని లోటని షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ముఖ్య కూడలిలో మృతి చెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్‌చైర్మెన్ నరేందర్, మాజీ వైస్ చైర్మెన్ నటరాజ్, నాయకులు నారాయణ, చంద్రశేఖర్, లక్ష్మణ్ నాయక్, వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, రాఘవేందర్, శరత్ కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 08) : యువత తమకు నైపుణ్యం ఉన్న రంగాలలో రాణిస్తూ స్వయం శక్తితో ఎదగాలని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో బైకని మహేందర్ యాదవ్, మహిపాల్ యాదవ్ లు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఇరానీ టీ స్టాల్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల రమేష్ మాట్లాడుతూ.. యువత అన్ని రంగాలలో రాణిస్తూ .. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిందం రఘుపతి, పున్నం రాము, ఎండీ జానీపాషు, మొగ్రి ఐలయ్య, చిందం జంగయ్య, బీజేపీ నాయకులు పాండాల జంగయ్య గౌడ్, నూకం రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఆకారం కృష్ణ, లాలగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలి



## శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజలలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జోసెఫిన్ సుధాకర్ రెడ్డి, కుంటి అరుణ నాగరాజు, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల ఎమ్మెల్యే గాంధీ సంతాపం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, సోదర సమానుడు మాగంటి గోపినాథ్ అకాల మరణం అత్యంత బాధాకరం,తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, సోదర సమానుడు మాగంటి గోపీనాథ్ గారు అనారోగ్యంతో ఆయన మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని ఆయన లేని లోటు తీరనిది, మాగంటి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఎమ్మెల్యే గాంధీ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృషి, అంకితభావంతో ఆయన ఉన్నత పదవులను సాధించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రజా నాయకుడిగా గోపీనాథ్ను ఆయన ప్రశంసించారు.ఎమ్మెల్యేగా గోపీనాథ్ తన నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారని, హైదరాబాద్లో సీనియర్ రాజకీయ వ్యక్తిగా తనను తాను స్థిరపరచుకున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

# ఘనంగా...ధ్వజస్తంభ పున: ప్రతిష్టాపన

## ప్రత్యేక పూజకు హాజరైన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మౌలాలి జవహర్ నగర్ కాలనీలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ధ్వజస్తంభ పున: ప్రతిష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుల తో కలిసి హాజరైనారు. ప్రత్యేక పూజకు హాజరైన ఎమ్మెల్యేను, ఆయన వెంట వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట ర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏకే మురుగేష్, పల్లె విజయ కుమారీ, వంశీ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. **ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు కార్పోరేటర్ ప్రేమ్ కుమార్..** ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు అని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ పున: ప్రతిష్టాపన కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ ను ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెంకన్న, నాయకులు సంపత్ రావు, శ్రీనివాస్,నారాయణ, మల్లేష్ గౌడ్, పల్లె విజయకుమారి,ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతికి ఘన నివాళులు



కాప్రా, మేజర్ న్యూస్:జూబ్లిహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ కాప్రా సర్కిల్ నాయకులు సంతాపం తెలిపారు.కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, సామల హేమ, మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి, సునీత తదితరులు మృతుడి నివాసానికి వెళ్లి ఘన నివాళులు అర్పించారు. ఆయన అంతిమయాత్రలో పాల్గొని, అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు.

# శ్రామిక్ నగర్‌లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక్ నగర్ లో కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని కాలనీలలో పార్క్ లు ఉన్నాయని, తమ కాలనీలో కూడా పార్క్ ని అభివృద్ధి చేయాలని స్థాని కులు కోరారు. తమ కాలనీలో సుమారు 1200 గజాల ఖాళీ స్థలం ఉందని, ఈ ప్రభుత్వ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాద వ్ మాట్లాడుతూ...కాలనీవాసులు తన దృష్టికి తెచ్చిన ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ గౌసుద్దీన్, హేమంత్, ప్రకాష్, బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, నాయకులు ప్రసాద్ చౌదరి, శ్రీనివాస్ యాద వ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## ముజీబ్‌హుస్సేనీకి బక్రీద్ పండుగ శుభకాంక్షలు తెలిపిన జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం టి.ఎన్.జి.ఓ.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీని, టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులు పర్వతాలు,వారి ప్రతినిధి బృందం ప్రత్యేకంగా ముజీబ్‌హుస్సేనీ స్వగృహానికివెళ్ళి,ముజీబ్‌హుస్సేనీనికల్సి పూల బోకే అందజేసి,శాలువాకప్పి బక్రీద్ పండుగ శుభకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వైదిక్,సత్యనారాయణ, స్కూల్ ఏడ్యుకేషన్ ఫోరం తరపున సుదర్శన్, శ్రీనివాస్ బాబు,శివ,సబ్బ్యులు శివరాజ్,మహేష్‌గౌడ్ ,పురుషోత్తం ,బంగారయ్య,హనుమంతు,చౌష్ తదితరులు ముజీబ్‌హుస్సేనీనికల్సి బక్రీద్ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.



సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మున్సిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072